# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 19.08.2025 | 24 క్యారెట్లు 10,118.00 | కిలో వెండి 1,27,000 | 24 °C | సంపుటి:3 | సంచిక:231

www.vishalabharati.com


## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశాలు
- ప్రజావాణికి 70 ఫిర్యాదులు



2 లో



## 'గాంధీ కుటుంబం మాట ఇస్తే శిలాశాసనమే'

### రవీంద్రభారతిలో పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

- పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు
- ట్యాంక్బండ్ సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు
- ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని కొంతమంది చూశారని ఆక్షేపించార
- గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని అన్నారు
- విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారు

2 లో

బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ట్యాంక్బండ్ సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని అభిలాషించారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయని, గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని కొంతమంది చూశారని ఆక్షేపించారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో




## బైపోల్‌పై గులాబీ పార్టీ ఫోకస్

- జూబ్లీహిల్స్ బైపోల్‌లో గెలుపుపై బీఆర్ఎస్ హైకమాండ్ దృష్టి సారించింది
- సిట్టింగ్ సీటులో ఎలాగైనా గెలుపొందాలని బీఆర్ఎస్ నేతలు పావులు
- ఇప్పటికే అన్ని డివిజన్లకు ఇంచార్జ్‌లను సైతం నియమించారు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఆరు డివిజన్లు ఉన్నాయి
- శ్రీనగర్ కాలనీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది
- గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆరు డివిజన్లకు గాను నాలుగు గులాబీ పార్టీ గెలిచింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆచీతూచీ అడుగులు
- 2009లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తొలిసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది

విశాలభారతి, స్టేట్ బ్యూరో: జూబ్లీహిల్స్ బైపోల్‌లో గెలుపుపై బీఆర్ఎస్ హైకమాండ్ దృష్టి సారించింది. తమ సిట్టింగ్ సీటులో ఎలాగైనా గెలుపొందాలని బీఆర్ఎస్ నేతలు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లకు ఇంచార్జ్‌లను సైతం

మిగతా 2 లో



## విద్యుత్ షాక్‌తో ఆరుగురు మృతి

- దేశమంతా జన్మాష్టమి వేడుకల్ని ఎంతో సంబరంగా
- జరుపుకున్నారు
  రామంతాపూర్ లో జరిగిన శోభయాత్రలో మాత్రం
- తీవ్ర విషాదం సంభవించింది
  శ్రీకృష్ణ శోభాయాత్రను స్థానిక యువకులు చేపట్టారు
- నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం అని అన్నారు
  కన్నయ్య విగ్రహం పెట్టి అందంగా పూలతో అలంకరించి
- ఊరేగింపును తీశారు
  అప్పటి వరకు ఆనందంతో, హుషారుగా
- కేరింతలు కొట్టారు
- వారంతా కళ్ల ముందే ఒక్కసారిగా దూరంగా
  విసిరివేయబడ్డారు

2 లో

## 12 ఏళ్ల బాలిక దారుణ హత్య

- కూకట్‌పల్లిలో సోమవారం జరిగిన విషాదకర ఘటన కలకలం రేపింది
- రేణుక దంపతులు తమ ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నారు
- 12 ఏళ్ల కూతురు సహస్ర ఇంటి వద్ద ఒంటరిగా ఉంది
- ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉండటం చూసి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు
- ఈ దారుణాన్ని చూసి తల్లిదండ్రులు రోదించారు
- పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు

2 లో





## రాములవారి సాక్షిగా చారిత్రక ఘట్టం: పొంగులేటి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు
- ఈనెల 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- తెలంగాణ రాష్ట్రంలో మరొక చారిత్రక ఘట్టం జరగబోతోందని అన్నారు
- రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు
- మొత్తం 312 మంది పేదలకు బెండలం పాడు గ్రామంలో ఇల్లు మంజూరు
- అందులో 27 ఇళ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశం

2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
19.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## శిఖరం నిర్మాణ శంకుస్థాపన ఘనంగా ప్రారంభం



**కూకట్ పల్లి, విశాలభారతి:**
కూకట్పల్లి దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు, సంఘ అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు.

# 'గాంధీ కుటుంబం మాట ఇస్తే శిలాశాసనమే'

- రవీంద్రభారతిలో పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు
- పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు
- ట్యాంక్బండ్ సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు
- పాపన్నగౌడ్ విగ్రహం సమాజానికి ఆదర్శంగా నిలబడాలని అభిలాషించారు
- ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని కొంతమంది చూశారని ఆక్షేపించారు
- గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని అన్నారు
- విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానం

పాపన్న గౌడ్ చరిత్ర, స్ఫూర్తి, కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్న సీఎం రేవంత్ రెడ్డి, భవిష్యత్తు తరాలు గర్వించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని ఆయన నిరూపించారని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానమని, ఆయన పాలసీని అమలు చేయడమే తన బాధ్యత అని అన్నారు. రాహుల్‌గాంధీ సూచనను నూరు శాతం అమలు చేస్తామని, ఆ క్రమంలో సమస్యలు వస్తే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశామన్న సీఎం, కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరామని, తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పినట్లు వెల్లడించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దన్న రేవంత్, కులగణను తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఎన్యుమరేటర్లను పెట్టి బ్లాక్‌గా విభజించామని, 95 వేల బ్లాకుల్లో ఇంటింటి సర్వేను 60 రోజుల్లో చేసినట్లు తెలిపారు. క్షుణ్ణంగా, లోతుగా దేశంలో ఏ ప్రభుత్వం కులగణన సమాచారం సేకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56.33 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని, బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్ పెట్టిందని విమర్శించారు.

బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే రిజర్వేషన్లు 70 శాతం వరకు చేరుతాయని, తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టం చేసిందని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారిందని, బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వేదికగా నిరసనలు తెలిపినట్లు గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని, సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోదీ, కిషన్‌రెడ్డిలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారన్న ఆయన, మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని అన్నారు.

బీసీ రిజర్వేషన్లలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని, అబద్ధాలతో బడుగు, బలహీన



వర్గాలకు అన్యాయం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గుజరాత్‌లో ముస్లింలకు బీసీ రిజర్వేషన్లను మోదీ తొలగించగలరా? ముస్లిం, వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బీసీ రిజర్వేషన్లే ఉన్నాయని, ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై కోపం ఉంటే వారి మీద ప్రదర్శించాలని, ఆయనపై ఇప్పటికే చాలా కేసులు పెట్టారని అవసరమైతే మరో 4 పెట్టండని అన్నారు. రాహుల్ నమ్మిన సిద్ధాంతాన్ని దెబ్బతీయవద్దని కేంద్రాన్ని కోరుతున్నట్లు ప్రసంగాన్ని ముగించారు.

## 12 ఏళ్ల బాలిక దారుణ హత్య

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సోమవారం జరిగిన ఈ విషాదకర ఘటన కలకలం రేపింది. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు తమ ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నారు. వెంకటేష్ బైక్ మెకానిక్, రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఉదయం తమ పనులకు వెళ్ళిన తర్వాత.. వారి 12 ఏళ్ల కూతురు సహస్ర ఇంటి వద్ద ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంటికి వచ్చిన తండ్రి, తన కూతురు ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉండటం చూసి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నాయి. ఈ దారుణాన్ని చూసి తల్లిదండ్రులు హృదయ విదారకంగా రోదించారు. తమ అమాయకపు కూతురిని అత్యంత పాశవికంగా హత్య చేసినవారు మనుషులేనా అని ప్రశ్నిస్తున్నారు. తమపై కక్ష సాధింపుతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని వారు అనుమానిస్తున్నారు. ఒకవేళ తమ ఇతర పిల్లలు ఇంట్లో ఉంటే వారిని కూడా చంపేసేవారేమోనని ఆ తల్లిదండ్రులు భయపడుతున్నారు.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ దారుణమైన హత్య వెనుక ఎవరున్నారు, ఎందుకిలా జరిగిందనే కోణంలో కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లతో కలసి పోలీసులు ఘటనపై ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ కేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

సమాజం ఆలోచించాల్సిన సమయం..



ఈ దారుణం చూస్తుంటే, ఒక మనిషి ఇంతటి పాశవిక చర్యకు ఎలా పాల్పడగలడనే ప్రశ్న తలెత్తుతోంది. చిన్నారి నేరస్తులకు ఏం అపకారం చేసింది? కేవలం పగ, ద్వేషాల కోసం ఒక పసి ప్రాణాన్ని బలి తీసుకోవడం ఎంతటి దారుణం..! పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేసి, నిందితులను పట్టుకోవడానికి కృషి చేస్తున్నారు. కానీ.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది.

అయితే ఈ కేసులో ఆ బాలికపై యువకుడు లైంగిక దాడికి యత్నించినట్లు తెలుస్తోంది. బాలిక ఎదురు తిరగడంతో కత్తితో పొడిచి హత్య చేసినట్లు సమాచారం. అక్కడే రికార్డ్ అయిన సీసీ కెమెరాల్లో ఈ యువకుడి దృశ్యాలు ప్రత్యక్షం అయ్యాయి. అతడు ఆ కుటుంబానికి దగ్గరి బంధువుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆరుగురు మృతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
దేశమంతట కూడా జన్మాష్టమి వేడుకల్ని ఎంతో సంబరంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో రామంతాపూర్ లో జరిగిన శోభయాత్రలో మాత్రం తీవ్ర విషాదం సంభవించింది. శ్రీకృష్ణ శోభాయాత్రను స్థానిక యువకులు చేపట్టారు. అప్పటి వరకు ఎంతో ఉల్లాసంగా జన్మాష్టమి కోసం వాహనంను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ క్రమంలో రథాన్ని వీధిలో తీసుకొచ్చి దానిపైహౌ కన్నయ్య విగ్రహం పెట్టి అందంగా పూలతో అలంకరించిహౌఊరేగింపును తీశారు.

అప్పటి వరకు ఆనందంతో, హుషారుగా కేరింతలు కొట్టిన వారంతా కళ్ల ముందే ఒక్కసారిగా దూరంగా విసిరివేయబడ్డారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు స్పాట్ లోనే మృతి చెందారు. వీరంతా కరెంట్ షాక్ తో దూరంగా విసిరివేయబడ్డారు. కరెంట్ షాక్‌తో మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు.

ఈ క్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి చనిపోయాడు. దీంతో కరెంట్ షాక్ తో ఆరుగురు దుర్మరణం చెందారు. చనిపోయిన వారిలో.. శ్రీకాంత్ రెడ్డి(35), సురేష్ యాదవ్(34), రాజేంద్ర రెడ్డి(39), రుద్రవికాస్(39), కృష్ణ యాదవ్(24) మృతి చెందారు. మరోవైపు తీవ్రంగా గాయపడిన వారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. ఈ ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అదే విధంగా హైదరాబాద్‌లో విద్యుదాఘాతానికి గురై ఆరుగురు యువకులు మృత్యువాత



పడడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ సైతం విచారం వ్యక్తం చేశారు. జన్మాష్టమి వేడుకల్లో.. విద్యుదాఘాతానికి గురై ఆరుగురు యువకులు మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.

పండగ వేళ జరిగిన ఈ దుర్ఘటన చాలా బాధాకరమని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగన్ కోరారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత సైతం తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ బైపోల్‌పై గులాబీ పార్టీ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)
నియమించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఆరు డివిజన్లు ఉన్నాయి. ఇందులో సోమాజీగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీనగర్ కాలనీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఇక షేక్ పేట, ఎర్రగడ్డ, బోరబండ, రెహమాత్ నగర్, యూసఫ్ గూడ, వెంగళరావునగర్ డివిజన్లు పూర్తిగా జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్నాయి. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆరు డివిజన్లకు గాను నాలుగు గులాబీ పార్టీ గెలిచింది. ఇందులో కొందరు కార్పొరేటర్లు పార్టీ మారారు. దాంతో ఇప్పుడు గులాబీ పార్టీ పూర్తిగా తన వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. ఈసారి టికెట్ విషయంలో కూడా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆచీతూచీ అడుగులు వేసే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.

2009లో కొత్తగా ఏర్పాటైన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తొలిసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన దివంగత పీజేఆర్ తనయుడు.. పి. విష్ణువర్ధ న్‌రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. ఆ తర్వాత 2018-2023 ఎన్నికల్లోనూ మాగంటి గోపినాథే గెలిచారు. కానీ ఇటీవల అనారోగ్యంతో మాగంటి మరణించారు. దాంతో ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. ఉప ఎన్నికకు సంబంధించిన ఏ క్షణమైనా నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉండటంతో బీఆర్ఎస్ హైకమాండ్ అలర్ట్ అయ్యింది. ఈ సారి ఎలాగైనా సిట్టింగ్ సీటును గెలుచుకోవాలని ప్లాన్ చేస్తోంది. తాజాగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో గులాబీ బాస్ కేసీఆర్ తో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, మరికొందరు గ్రేటర్ నేతలు భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో పరిస్థితులను కేసీఆర్‌కు వివరించారు. దాంతో జూబ్లీహిల్స్ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగించినట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం జూబ్లీహిల్స్ టికెట్ రేసులో మాగంటి భార్య ముందు వరుసలో ఉన్నారు. కానీ ఆయన సోదరుడు వజ్రేష్ కూడా తనకే టికెట్ ఇవ్వాలని కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒకే ఫ్యామిలీ నుంచి ఇద్దరు టికెట్ ఆశిస్తుండటంతో.. ఎవరికి టికెట్ ఇవ్వాలనే దానిపై డైలామా నడుస్తోంది. అయితే సానుభూతి పవనాలు ఉన్నాయని తేలితే మాత్రం.. మాగంటి కుటుంబ సభ్యులకే టికెట్ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇక్కడే మరో ఆలోచన సైతం చేస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే చనిపోయారు. అక్కడ బైపోల్ జరిగింది. అప్పట్లో ఎమ్మెల్యే సోదరికే టికెట్ ఇచ్చినా.. బీఆర్ఎస్ ఓడిపోయింది. దాంతో సానుభూతిపైనా ఆశలు పెట్టుకోలేమని కేటీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే మరో గెలుపు గుర్రం కోసం అన్వేషణ చేస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి..

ఇదిలా ఉంటే.. జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి తన చెల్లి, ఖైరతాబాద్ కార్పొరేటర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంతో బీఆర్ఎస్ పార్టీఓల చేరారు ఆయన.. కానీ గతంలో జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోయినా.. పార్టీలోనే కంటిన్యూ అవుతున్నారు. అయితే జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు మంచి వర్గం ఉంది. ఆయన సానుభూతి పరులు చాలామంది జూబ్లీహిల్స్‌లోనే ఎక్కువగా ఉన్నారు. దాంతో విష్ణును పోటీ చేయిస్తే ఎలా ఉంటుందన్న దానిపై కేటీఆర్ సమాలోచనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రావుల శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ముస్లిం అభ్యర్థి అజారుద్దీన్ టికెట్ ఇచ్చే అవకాశం ఉండటంతో.. ముస్లిం ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో అని బీఆర్ఎస్ నేతలు లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది..

ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింల ఓట్లు లక్షా పదివేల వరకు ఉంటాయి. 2018-2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం ఓట్లు మెజారిటీగా గులాబీ పార్టీ ఖాతాలో పడ్డాయి. కానీ ఇప్పుడు గంపగుత్తగా ముస్లింమైనార్టీ ఓట్లు గులాబీ పార్టీకి వస్తాయో లేదో అన్న అనుమానం అధిష్టానం మదిలో ఉందట. అందుకే తెలంగాణ భవన్ లో ముస్లిం మైనారిటీ మీటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో ముస్లిం ఓటు బ్యాంకును కాపాడుకోవాలని నేతలకు కేటీఆర్ ఆదేశించినట్లు సమచారం. ఇదిలా ఉంటే జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం పార్టీ కీలకంగా మారింది. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం సన్నిహితంగా ఉంటూ వస్తోంది. దీంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీకి ఉప ఎన్నికలు వస్తే పతంగి పార్టీ నుంచి అభ్యర్థిని బరిలోకి దింపుతుందా లేక ఎవరికైనా మద్దతు ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతమైతే ఎంఐఎం పార్టీ పోటీ చేసే ఆలోచనలో లేదు. అలాగని బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామని చెప్పలేదు.. ప్రస్తుతం ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌తో చాలా క్లోజ్‌గా ఉంటోంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తారని అంటున్నారు.

మొత్తంమీద జూబ్లీహిల్స్ బైపోల్ గులాబీ పార్టీకి ఇజ్జత్‌కే సవాల్‌గా మారింది. ఈ ఎన్నికలో గెలిస్తే.. గ్రేటర్‌లో మరింత సత్తా చాటొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందా.. లేక లెక్కలు మారుతాయా అనే కోణంలోనూ ఆలోచిస్తున్నారు. అందుకే త్వరలోనే ఓ సర్వే చేయించి.. గెలుపు గుర్రానికే టికెట్ ఇచ్చే ఆలోచనలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశాలు
- ప్రజావాణికి 70 ఫిర్యాదులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం మీ70 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యధికంగా రెవెన్యూ శాఖలో 39 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీరిచ్చిన హామీలే అమలు చేయమంటున్నాం



- యాచారంలో వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సదస్సు
- పాల్గొన్న వీహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛనుదారులందరికీ పింఛన్లు పెంచాల్సిందేనని వీహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు అన్నారు. పింఛన్ల పెంపు కోసం, కొత్త పింఛన్ల మంజూరు కోసం మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ సదస్సును నిర్వహించారు. పాల్గొన్న అందే రాంబాబు మాట్లాడారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు పింఛన్లు పెంచుతానని చెప్పి 20 నెలలు గడుస్తున్న నేటికీ అమలు కావడం లేదన్నారు. చేయూత పొందాల్సిన పింఛనుదారులందరికీ పింఛన్లు పెంచి ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉండగా వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు ప్రదర్శిస్తుందన్నారు. వికలాంగులకు ఉచిత బస్ పాస్ కల్పన, కొత్త పింఛన్లు మంజూరు, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛన్ల పెంపే లక్ష్యంగా సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో లక్షలాదిమంది పింఛనుదారులతో నిర్వహించే చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జనకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పింఛనుదారులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. పింఛన్ల పెంపుకై ఇతర అన్ని సమస్యల పరిష్కారానికై జరగనున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేందర్ మాదిగ ఎలీషా మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాములవారి సాక్షిగా చారిత్రక ఘట్టం: పొంగులేటి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు
- ఈనెల 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- తెలంగాణ రాష్ట్రంలో మరొక చారిత్రక ఘట్టం జరగబోతోందని అన్నారు
- రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు
- మొత్తం 312 మంది పేదలకు బెండలం పాడు గ్రామంలో ఇల్లు మంజూరు
- అందులో 27 ఇళ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
భద్రాద్రి శ్రీ రాములవారి సాక్షిగా చారిత్రక ఘట్టం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ మేరకు తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈనెల 21వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన భద్రాద్రి శ్రీ రాములవారి సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో మరొక చారిత్రక ఘట్టం జరగబోతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలం పాడులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 312 మంది పేదలకు బెండలం పాడు గ్రామంలో ఇల్లు మంజూరు కాగా, వాటిల్లో 72 ఇల్లు పూర్తయ్యాయని, అందులో 27 ఇళ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశం జరగనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

గతంలో భద్రాద్రి రాముని సన్నిధిలోనే ఈ పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్న ఆయన భద్రాద్రి నేలపైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరగడం చాలా సంతోషదాయకమైన విషయం అన్నారు. ఇక గృహప్రవేశాలు చేసిన తర్వాత మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సక్సెస్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

**రేవంత్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలన**
రేవంత్ రెడ్డి గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లను సందర్శించి, నిర్మాణ తీరును పరిశీలించారు. అలాగే హెలిపాడ్ ఏర్పాటుకు, సభా ప్రాంగణానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు సీఎం రానున్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజల రాకపోకల నియంత్రణ తదితర అంశాల పైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.



## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో గౌడ కులస్తులు భారీ ర్యాలీ నిర్వహించి, చెరువు కట్టపైనున్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ది దారులకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,గార్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.లబ్ది పొందినవారిలో తంగడపల్లి గ్రామం బొల్లమోని కుమార్ 31000/–దేశగొని స్వప్న 21500/– ,పీపుల్ పహాడ్ గ్రామం నందగిరి ప్రశాంతి 60000/–,ఎనగంటి తండా గ్రామం, కరంటూతు శ్రీను,40000/–,ఎస్ లింగోటం గ్రామం, ఉప్పు రాములు 36000/–అరెగూడెం గ్రామం,పిసాటి మనిషా 14500/– రెడ్డి బావి గ్రామం, నందగిరి జ్యోతి 60000/– 30000/– 6500/– చౌటుప్పల్ మున్సిపాలిటీ బొమ్మగాని రమ్య 28000/–అంతటి మధు చరణ్ 11000/– రూపాయలు చెక్కును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ఎండి ఖయ్యూం, బొంగు జంగయ్య గౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,కొండూరి వెంకన్న,సందగళ్ళ సతీష్,పబ్బు శ్రీకాంత్,చిన్నగొని అంజయ్య,వీరమల్ల సత్తయ్య,చామకూర రాజయ్య,చామకూర యాదయ్య,చెవగోని వెంకటేష్,ఊదరీ యాదయ్య,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

**బోడుప్పల్, విశాలభారతి:**
తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి,మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, "సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడు" అని కొనియాడారు.స్థానిక నాయకులు, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్న ఈ సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త ,మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి , సుమన్ నాయక్ ,చీరాల నర్సింహా , శ్రీధర్ గౌడ్ మరియు నత్తి మైసయ్య తదితరులు పాల్గొన్నారు



## జెండా మోసిన కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి గుర్తించడం లేదు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలో పిఎసిఎస్ డైరెక్టర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తగా నేను కష్ట పడ్డాను,నన్ను సంవత్సర కాలంలో ఎందుకు సస్పెండ్ చేశారో సమాధానం చెప్పాలేదు,ఝాన్సీ రెడ్డి నేను కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పని చేశాను,కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి గుర్తించడం లేదు,అధిష్టానం వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ వేరు పాలకుర్తి లో ఉన్న కాంగ్రెస్ పార్టీ వేరు,నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచిన వ్యక్తి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి,స్థానిక సంస్థ ఎన్నికలలో నా అభ్యర్థులు ఇండిపెండియంట్లుగా నిలబెట్టి గెలిపించుకుంటాను, పాలకుర్తి అడ్డ పోరాటాల పురిటి గడ్డ,రానున్న రోజుల్లో భారీ బహిరంగ సభ పెట్టి , కీలక ప్రకటన చేయబోతున్న అని అన్నారు.



## సారా బట్టి ధ్వంసం చేసిన పోలీసులు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రంలోని ధరావత్ తండా కు చెందిన ధరావత్ శాంతి భర్త ధరావత్ నిమ్మ అనే వ్యక్తి తన పొలంలో సారా బట్టి ఏర్పాటు చేసి సారా తయారీకి పాల్పడుతున్నారని, తెలియగానే, దేవరప్పుల ఎస్సై కూర సృజన్ కుమార్ తక్షణమే తమ సిబ్బందితో కలిసి సారా బట్టికి వద్దకు వెళ్లి సారా బట్టికి సంబంధించిన 250 లీటర్ల పానకం తో పాటు 5 లీటర్ల గుడుంబా ధ్వంసం చేయడం జరిగింది. తదనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి ఎక్సైజ్ శాఖ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి నేరరహితమైన చర్యలకు ఎవరైనా పాటుపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకేష్, ప్రవీణ్, నరేష్, లు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

**దేవరుప్పుల, విశాలభారతి:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.వారి వెంట మండల గౌడ సంఘం నాయకులు, తదితరులున్నారు.



# పాలకుర్తి ప్రజల సంక్షేమమే ఝాన్సీ రెడ్డి లక్ష్యం



### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**
పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అని, పాలకుర్తి ప్రజల సంక్షేమమే ఝాన్సీ రెడ్డి లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రక్తదాన నిర్వహించారు.తొర్రూరు మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు పెదగాని కళావతి– సోమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, గజమాలతో సత్కరించి, మహా అన్నదానం చేశారు.కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష ల ఆధ్వర్యంలో పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. గుర్తురు గ్రామానికి చెందిన ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కందాడి అశోక్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, బానోత్ అభిరామ్ ల ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డిపై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో గుడిసెలు వేసుకున్న పేదలకు బట్టల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల స్ఫూర్తితో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఝాన్సీ రెడ్డికి ఇచ్చిన మాట మేరకు ప్రజలు తనకు ఘన విజయాన్ని అందించారని,వారి స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. హనుమాన్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగుతున్నామని తెలిపారు.ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు హనుమాన్ల రాజేందర్ రెడ్డి , ఝాన్సీ రెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు నాందిగా నిలిచాయని, ఆ స్ఫూర్తితోనే రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మా కుటుంబ నిబద్ధత తెలుసునన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని, ఎక్కడా విమర్శలకు తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిసిసిపి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి ఉష, నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య మహిళ నాయకురాలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం



**దేవరుప్పుల, విశాలభారతి:**
టిపిసిసి ఉపాధ్యక్షురాలు, (వేట) ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారిని అభినందించి పండ్లు పంపిణీ చేసి ప్రశంసా పత్రాన్ని అందజేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు, హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. అనంతరం ఝాన్సీరెడ్డిచే కేకును కోయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,వైద్యాధికారి రవితేజ,కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు,మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు,నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,మండల ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్,మహ్మద్ రసూల్, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**మునుగోడు, విశాలభారతి:**
తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, గురుజ నరసింహ గౌడ్, మాదగోని నరేందర్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, బొడ్డు నాగరాజుగౌడ్, నకరికంటి యాదయ్య గౌడ్, గురిజ రామచంద్రం గౌడ్, గుంటోజు వెంకటాచారి, దేసిడి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, అయితగోని విజయ్, పంతంగి స్వామి గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, జాజుల సత్యనారాయణ గౌడ్, గజ్జెల బాలరాజు గౌడ్, ఐతగోని యాదయ్య గౌడ్, అనంత సాయి, నిమ్మల నాగార్జున.బోయపల్లి స్వామి.పాలకూరి సుఖేందర్, నాతి నరసింహ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
మంగళవారం
19.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# రైతులకు అవగాహన కల్పించాలి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సీ. నారాయణ రెడ్డి జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మండల, గ్రామ స్థాయిలో యూరియా వాడకంపై కెమికల్స్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన సదస్సును ఆదర్శరైతులు, డీపీఓలు గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ వాడకంలో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయని వాటిని వాడితే కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.
అదే విధంగా వన మహోత్సవంలో ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఆయా స్థాయిలోని ఇండ్లకు పేమెంట్స్ త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు
పాల్గొన్నారు.

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ. నారాయణ రెడ్డి ఆదేశాలు

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్



**కూకట్ పల్లి, విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజ కవర్గం పరిధి లోని ఆల్విన్ కాలనీకి చెందిన సీనియర్ నాయ కులు కళ్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా వివిధ రూపాల్లో పార్టీకి, జిల్లా ప్రజలకు విశేష స్థాయిలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో. నిర్వహించుకోవాలనీ రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి జిల్లాలకు సంబంధించి గణేష్ ఉత్సవాలు నిర్వాహణ పై అదనపు కలెక్టర్లు, డిసిపిలు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, వాటర్ వర్క్స్, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 27వ తేది నుండి సెప్టెంబర్ 6వ తేది వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.
నిమజ్జనం చేసే సమయంలో చెరువుల వద్ద లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శానిటేషన్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడటం జరుగుతుంది అని తెలిపారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుండి పాల్గొన్న ఇంచార్జి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి అదనపు కలెక్టర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, పోలీసు అధికారులు, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యమివ్వాలి
- రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ పద్ధతి మార్చుకో



**మునుగోడు, విశాలభారతి:**
మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ ఇన్చార్జిగా నువ్వు చేసింది ఏమీ లేదు ఆ పదేండ్ల కాలంలో ఎంతోకొంత జరిగిందంటే అది రాజగోపాల్ రెడ్డి రాజీనామా పుణ్యమే,రాజగోపాల్ రెడ్డి రాజీనామా వల్ల వచ్చిన అభివృద్ధి నిధులను నేను తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నావు తప్ప నువ్వు అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ అడిగే దమ్ము నీకు లేదు నిధులు తెచ్చే ధైర్యం నీకు లేదు .
మునుగోడు అభివృద్ధి అంటే రాజగోపాల్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి అంటేనే మునుగోడు ప్రపంచానికి సూర్యుడు ఏ విధంగానైతే వెలుగునిస్తున్నాడో మునుగోడు నియోజకవర్గానికి వెలుగు నిచ్చే వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజాసేవే పరమావధిగా తన తుది శ్వాస వరకు మునుగోడును అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న రాజగోపాల్ రెడ్డి గారిపై అసత్య ఆరోపణలు చేస్తే నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకోరని వెంటాడి వేటాడి కొడతారని హెచ్చరించారు మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయన అనుచరులు రాజ్ గోపాల్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసిన దానిని తీవ్రంగా ఖండించారు. మునుగోడు కు సేవ చేయాలనే తలంపుతో 2018లో బి ఆర్ఎస్ గాలి దృఢంగా వీస్తున్న తరుణంలోనే ఇక్కడి నుండి గెలుపొంది చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. మునుగోడు అభివృద్ధి విషయంలో ఏ పార్టీ వాళ్లు కాంట్రాక్టు పనులు చేసినా కూడా బిల్లులు ఇప్పిస్తున్న చరిత్ర రాజగోపాల్ రెడ్డి.. మీరు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మేము అభివృద్ధి పనులు చేస్తామంటే కనీసం శిలాఫలకం వేయడానికి కూడా ఒప్పుకోలేని నీచపు బుద్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ది అని గుర్తు చేశారు.
కార్యక్రమంలో చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మాజీ ఎంపీపీ పోలగోని సత్యం మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి మాజీ సర్పంచ్ లు జాల వెంకన్న బూడిద లింగయ్య యాదవ్ దేశిడి యాదయ్య మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ నకిరేకంటి యాదయ్య నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జల మణి ఎల్లేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

- రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు

# నేతాజీ సేవలు మరువలేనివి

**పబ్బు రాజు గౌడ్, దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్, విశాలభారతి:**
భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చాలా మందిని ప్రేరేపించారని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి,నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పబ్బు రాజు గౌడ్ పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సుబాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారితో పోరాడేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశారన్నారు.దేశం కోసం మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అని పిలుపునిచ్చి ఎంతోమందిని తన సైన్యంలో చేర్చుకుని బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన కోసం చనిపోవచ్చు,కానీ ఆ ఆలోచన అతని మరణం తర్వాత కూడా చాలామంది జీవితాల్లోకి ప్రవేశించిందని ఈ సందర్భంగా నేతాజీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, కంచర్ల మధుసూదన్,దౌడి రాజు, ఎల్లంకి దిలీప్,సీనియర్ సభ్యులు ఈడ్దుల హరి ప్రసాద్,పబ్బు శ్రీనివాస్, ఈడ్దుల మస్తాన్, మల్కాజిగిరి గిరి, ఇంద్రసేన, కేశవ్,శ్రీకాంత్, విజయ్, శివ, వంశీ, శ్రీకాంత్, సాయి, నవీన్, తిరుమల్,సాయి ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన విద్యార్థులకు ఓరియంటల్ ప్రోగ్రామ్

**ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజీ చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ కళాశాల నందు నూతనంగా మొదటి సంవత్సరంలోకి విచ్చేయుచున్న విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటల్ ప్రోగ్రాం 2025 ద్వారా కళాశాల యొక్క ఉపయోగాలను గుర్తు చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి దుర్గాప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజ్ అధినేత కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి వారి యొక్క అనుభవాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తాను 1986లో ఈ విద్యాసంస్థలను ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించడం జరిగిందని అన్నారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకొని కళాశాలకు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతను తీసుకురావాలని గుర్తు చేశారు, విద్యార్థులకు మీ యొక్క తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మలను ఇంతవరకు చదివించడం జరుగుతుంది, కాబట్టి మీయొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నాలుగు సంవత్సరాలు కూడ చదివించడానికి ముందుకు వచ్చారు వారి యొక్క ఆశలను అడి ఆశలు చేయకుండా వారి యొక్క శ్రమను వృధా చేయకుండా మీరు ఒకే ఒక్క గోల్ పెట్టుకుని ఈ నాలుగు సంవత్సరాలు ఇష్టంతో చదివి ఎంతో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అన్నారు, ప్రతి ఒక్క విద్యార్థి మీకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునేలా ఉండాలని మీరు చదివిన చదువుకు మీ యొక్క తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్థానాల్లో చేరుకునేలా లక్ష్యాన్ని పెట్టుకోవాలని కోరారు, పేరు ప్రఖ్యాతలు డబ్బు పెట్టి కొనుక్కునేటి వచ్చేవి కావని, మనం చదివే చదువుకు మనం చేరుకున్న లక్ష్యానికి ఒక గుర్తింపు రావాలి అంటే ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలను చేరుకున్నప్పుడు మాత్రమే మన కంటూ ఒక గుర్తింపు వస్తుందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ప్రిన్సిపల్ ల్లు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మెటర్నిటీ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో అధునాతనంగా నిర్మించిన సొంత భవనంలో నెలకొల్పిన వాసవి మెటర్నిటీ హాస్పిటల్ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతూ తక్కువకాలములో మెరుగైన సేవలు అందించి ఆదరణ పొందిన స్త్రీవైద్య నిపుణురాలు సూరపల్లి ఉమామహేశ్వరిదేవి ని చైర్మన్ అభినందించారు. మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ వర్కాల బాలసుబ్రమణ్యం, ప్రముఖ స్త్రీవైద్యనిపుణురాలు డా:సురపల్లి ఉమామహేశ్వరీ, రామాలయ చైర్మన్ బొబ్బిల్లా మురళి, డాక్టర్స్ వి.పాండురంగం, శ్రీనివాస్ ప్రసాద్, వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం,ఎండీ ఎజాజ్, చింతల సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ మాజీ చైర్మన్ శ్రీనివాస చారి,పట్టణ ప్రముకులు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం వహించొద్దు

**యాచారం ఎంపీడీవో రాధా రాణి**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎలాంటి జాప్యం వహించకుండా సకాలంలో నిర్మించుకోవాలని ఎంపీడీవో రాధా రాణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగారం యాచారం చౌదర్పల్లి కొత్తపల్లి తక్కల్లపల్లి తండాల గ్రామాల్లో ఎంపీడీవో పర్యటించి లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఆయా దశల్లో పూర్తి చేసిన వారంతా బిల్లుల కోసం తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించుకోవాలన్నారు. లేదంటే పంచాయతీ కార్యదర్శులను గాని, మండల కార్యాలయంలో అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



## పెన్షన్ దారులకు నమ్మకద్రోహం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో పెన్షన్ దారుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు VHPS నాయకులు హనుమంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్ పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకె సెప్టెంబర్ 9న లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తున్నామని, సభకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు, కేసీఆర్ గడిలో పుట్టాడు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు, నేను పూరి గుడిసెలో పుట్టాను, పేదల బాధలు నాకు తెలుసు కాబట్టే పెన్షన్ పెంచాలని పేదల కోసం రాష్ట్రం మొత్తం తిరుగుతున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేయూత పెన్షన్ 4 వేలు, వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం ఇస్తానన్న పెన్షన్ ఇవ్వకుండా నెలకు వచ్చే పెన్షన్ 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 21 నెలలుగా 21వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసి పాలన చేసే ముఖ్యమంత్రికి పేదల గోస పట్టదా..? అని ప్రశ్నించారు. పెన్షన్ పై ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టుకో.. హామీ అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, Msp రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, MRPS జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ, MRPS శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, అధ్యక్షులు చెన్నగండు భాస్కర్ మాదిగ, MSF జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, MSF శంషాబాద్ నాయకులు పాల మహేశ్ మాదిగ, రాష్ట్ర బాధ్యులు రత్నం, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
19.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గౌ. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాయపర్తి మండల కాంగ్రెస్ యువ నాయకులు మాదారపు అశోక్, కొండాపురం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కన్నెబోయిన రాజు, గ్రామ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ అంగిరేకుల మధుకర్ తదితరులు...



## సిద్దులగుటలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూజలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సిద్దుల గుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని ఎల్లగిరి గ్రామ పరిధిలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘ అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కూతుబ్ షాహీల తో పోరాడి కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన వీరుడు సర్దార్ పాపన్న అన్నారు. మొగల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు,రకరకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి,భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడు అని చరిత్ర లిఖించని మహనీయుడు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భవాని,మాజీ సర్పంచ్ ఇందిరా-సత్తిరెడ్డి,మారగోని అండాలు,మారగోని పద్మ,కొత్త శ్రీశైలం,పాండు రెడ్డి,సురకంటి నాగరాజు రెడ్డి,బాలగోని నరసింహ, శ్రీశైలం, కొత్త పర్వతాలు, మారగోని దేవేందర్, మల్లేశం, శ్రీను, రాజేష్, శంకరయ్య, పల్సం అంజయ్య, డోనూరి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

**ఎల్బీనగర్, విశాలభారతి:**
బహుజన చక్రవర్తి బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు శ్రీ శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఎల్ బి నగర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొని సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్య%శీ% కోసం పోరాడిన బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో ఎల్ బి నగర్ బిజెపి ఇంచార్జి సామ రంగా రెడ్డి, ఎల్ బి నగర్ బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి ప్రవీణ్ కుమార్, అంబాల మల్లేష్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, వెంకట రమణ గౌడ్, విశ్వేశ్వరరావు, గాలెయ్య, లక్ష్మీపతి గౌడ్, కిరణ్ గౌడ్, కిషోర్ గౌడ్, రాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**చౌటుప్పల్, విశాలభారతి:**
బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పిస్తు చౌటుప్పల్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌక్ దగ్గర ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ గౌడ్ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్,గౌడ్ సంఘం నాయకులు పబ్బు రాజు గౌడ్,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పెద్ద గౌడ్ తోర్పునూరి మల్లేష్ గౌడ్, గిర్కాటి నిరంజన్ గౌడ్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,చెవగొని వెంకటేష్ గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,బత్తుల విప్లవ్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ, బిసందగల్ల సతీష్ గౌడ్,సుర్వి నరసింహ గౌడ్,బోడిగే బాలకృష్ణ,ఉష్కగుల రమేష్ గౌడ్,తోర్పునూరి బాబు గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,ఉడుగు ఇస్తారి గౌడ్,వర్కాల ఇస్తారి,మునుకుంట్ల జంగయ్య గౌడ్,తోర్పునూరి శ్రీను గౌడ్,వర్కాల రవి గౌడ్,చెర్కు లింగస్వామి గౌడ్ మరియు యువజన సంఘం నాయకులు ఉష్కగుల నాగరాజు గౌడ్, తోర్పునూరి లింగస్వామి గౌడ్, చెవగొని మహేష్ గౌడ్,మామిడి శివకుమార్ గౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఉడుగు నరసింహ గౌడ్,పాల్సం కిరణ్ గౌడ్,సూర్వీ బాలరాజు గౌడ్,వరగంటి భాను గౌడ్, కొయ్యాడ మహేష్ గౌడ్,కొనూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట స్వామికి బంగారు నాగ భరణం విరాళంగా ఇచ్చిన నరసింహ్మా రెడ్డి దంపతులు





**స్వామి వారికి బంగారు తపడం కలిగిన నాగ భరణం విరాళం**

**కీసర,విశాల భారతి :**
కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారికి సోమవారం బంగారు తపడం కలిగిన నాగ భరణం విరాళంగా ఇచ్చిన తాడ్బండ్ కి చెందిన సదా నరసింహ్మా రెడ్డి దంపతులు. ఈ మేరకు గర్భాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసిన నరసింహ్మా రెడ్డి దంపతులు అనంతరం బంగారు తపడం కలిగిన నాగ భరణం స్వామి వారికి అలంకరించారు. ఈ బంగారు తపడం సుమారు ఆరు లక్షల యాభై వేల రూపాయలు విలువ ఉంటుంది అని తెలిపారు. నాగ భరణం విరాళంగా ఇచ్చిన దంపతులకు ఆలయ మహా మండపంలో శాలువ కప్పి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ,ఈ ఓ కట్ట సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నారాయణ శర్మ మాట్లాడుతూ నమ్మిన భక్తులకి శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారు ఎప్పుడూ అండగా ఉంటారు అని అన్నారు. ఓ పక్క ప్రభుత్వం సహాయసహకారాలు అలాగే ఇలాంటి దాతల సహకారంతో కీసర గుట్టను ఎప్పటికీ అప్పుడు అభివృద్ధి పథంలో తీసుకెళ్లుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కౌకుంట్ల కృష్ణారెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, రాజి రెడ్డి, పోచబోయిన రాజు యాదవ్, మరియు ఆలయ ప్రధాన అర్చకులు బలరాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రియాబిటేషన్ లో వ్యక్తి హత్య



**కీసర,విశాలభారతి:**
నాగారం ఎస్ వి నగర్ జ్యోతి రియాబిటెశాన్ సెంటర్‌లో ఆదివారం రాత్రి హత్య చేసి పారిపోయిన వంట మనిషి కయ్యూం.వివరాలు ఇలా ఉన్నాయి వినాయక నగర్ కి చెందిన కృష్ణ (52) మద్యానికి బానిసయ్యాడు అన్ని గత రెండు నెలల క్రితం నెలకు పది వేల రూపాయలు చొప్పున జ్యోతి రియబ్టేషన్ సెంటర్ లో అడ్మిట్ చేసిన భార్య లక్ష్మీ కుటుంబీకులు.రియాబిటెశాన్‌లో వంట పని చేసే కయ్యూంకి క్రిష్ణకి మధ్య ఆదివారం రాత్రి గొడవ జరిగింది.ఈ గొడవలో కయ్యుం క్రిష్ణ ఛాతీపై బలంగా కొట్టడంతో కృష్ణ అక్కడికి అక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి సోమవారం ఉదయం చేరుకున్నారు.అప్పటికే నిందితుడు కయ్యూం పరారీలో ఉన్నాడు.మృతిని భార్య లక్ష్మీకి ఉదయం రియాబీటెషన్ యజమాని భాను మా కూతురికి ఫోన్ చేసి మీ నాన్న చనిపోయాడు అని చెప్పడం జరిగింది.లక్ష్మీ తన కుటుంబ సభ్యులతో కలిసి రియాబిటెషన్ కి వచ్చి చూసేసరికి కృష్ణ మంచంపై చనిపోయి ఉన్నాడు.రియాబీటెషన్ యజమాని భాను ఇక్కడికి వచ్చి మాకు సమాధానం చెప్పాలి నా భర్త చావుకు ఆయనే కారణం అంటు ఆవేదన వ్యక్తం చేస్తున్న భార్య లక్ష్మీ.రియాబీటెషన్ యజమాని భానుకి ఫోన్ చేయగా నేను గోవా లో ఉన్న ఇప్పుడు రాను అని ఫోన్ కట్ చేస్తున్నాడు అని ఆమె తెలిపింది.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు అనంతరం మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

# ప్రతిఘటన పోరాట పందాను పురోగమింప చేద్దాం

### పార్టీ శ్రేణులకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న పిలుపు

**ఘనంగా న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం, వరంగల్ ఏరియా పరిధిలోని ముఖ్య కార్యకర్తల సదస్సు**



**బయ్యారం, విశాలభారతి:**
బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం, వరంగల్ ఏరియా పరిధిలోని ముఖ్య కార్యకర్తల సదస్సు ఘనంగా జరిగింది. కామ్రేడ్ బీ.రాంసింగ్, ఎం.డి. షరీఫుద్దీన్, గొగ్గేల పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య వక్తగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ అశోకన్న పాల్గొన్నారు. అశోకన్న మాట్లాడుతూ %-% కామ్రేడ్ పెద్ద చంద్రన్న పార్టీ నిర్మాణ సూత్రాలను పక్కన పెట్టి వ్యక్తిగత నిర్ణయాలు, విప్లవేతర పనులకు పాల్పడుతూ పార్టీని విచ్చిన్నతకు గురి చేశాడని విమర్శించారు. శ్రేణుల కష్టానికి విలువ ఇవ్వకుండా, తన మాట వినని వారిని తొలగించి, భజన చేసే వారినే ప్రోత్సహించడం ద్వారా కార్యకర్తల్లో అసంతృప్తి కలిగించాడన్నారు. కందగట్ల సురేందర్ లాంటి విలువలు కోల్పోయిన వ్యక్తిని ఆధారంగా పెట్టుకోవడం పార్టీకి అవమానకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మనుగడకే చంద్రన్న ముప్పుగా మారడంతో ఆయన వర్గాన్ని నిరసిస్తూ, చంద్ర పుల్లారెడ్డి ప్రతిపాదించిన ప్రతిఘటన పోరాట పందాను పురోగమింప చేయడం తప్ప వేరే మార్గం లేదని స్పష్టం చేశారు. సదస్సులో కామ్రేడ్ బానోతు ఊక్లా, పోలూరి శ్రీనివాస్, ఎస్కే మదార్, ఆర్ఎం కోటమ్మ, గొగ్గేల పాపారావు తదితరులు మాట్లాడుతూ.. కామ్రేడ్ అశోకన్నకు మద్దతు తెలిపారు. ఆయన 40 సంవత్సరాలపాటు ఖమ్మం-వరంగల్ ప్రాంతంలో రహస్య దళ జీవితం గడిపి, పేదల తరపున నిరంతరం పోరాడి ప్రజల విశ్వాసం పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు వందలాది మంది పాల్గొని ఏకమై పార్టీ భవిష్యత్ పోరాటాలకు కట్టుబడి ఉన్నారు. పాల్గొన్న నాయకులు బీ. రాంసింగ్, ఎం.డి. షరీఫుద్దీన్, గొగ్గేల పాపారావు, బానోతు ఊక్లా, పోలూరి శ్రీనివాస్, ఎస్కే మదార్, ఆర్ఎం కోటమ్మ, బండపల్లి వెంకటేశ్వర్లు, కనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, పూనెం చిన్న లింగయ్య, కొందుమూరి వెంకన్న, వంగూరు వెంకన్న, నర్సిరెడ్డి, జిన్న కవిత, జవాజి బాలయ్య, జార్పుల రాంసింగ్, సుంకర బుజ్జయ్య, నారాయణ, శివనాయకు, జ్యోతి, ప్రశాంతి, శ్రీదేవి, రామచంద్రు, గణేష్, రాజేష్, బానోత్ దేవేందర్ (పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి), అరుణోదయ కళాకారులు. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం పెద్దమడూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజల కోసం పోరాడిన నేతగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ఆయన చూపిన ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. మన పూర్వీకుల జీవన పద్ధతుల్ని, కృషిని ప్రతిబింబించే ఈ వృత్తులను మరువకుండా తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమడూర్ గ్రామ పెద్దగుంటి చిన్న గుంటి గౌడ కులస్తులు అందరు పాల్గొన్నారు.



## పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**తిరుమలగిరి, విశాలభారతి:**
తిరుమలగిరి మండల కేంద్రంలో 14వ శతాబ్దపు ఐరోప చరిత్ర కాలంలో పాలకులు, పీడకులను ఎదిరించి పీడుతులను కాపాడటానికి కారణజన్ముడిగా వ్యవహరించిన జానపద సాహిత్యంలో సుప్రసిద్ధ ప్రధాన పాత్రగా ఉన్న రాబిన్ హుడ్ పోరాట ధీరత్వానికి ఒక నమూనగా.. చరిత్ర నిర్మాణంలో తనదైన చెరగని పాత్రను నిర్వర్తించిన ఒక మహా యోధుడు తెలంగాణ గడ్డపై జన్మించాడు. అతడే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ దాదాపు 350 ఏళ్ల క్రితమే కుల మత జాతి వర్గ బేధాలు లేని సమాజం కోసం కృషిచేసిన బహుజన పోరాటయోధుడు గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనుల అనగదొక్కుతున్న 17వ శతా బ్దంలో స్వీయ సైన్యంతో దక్కన్ పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు మహాత్మ పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తిరుమలగిరి మండల గౌడ సంఘం నాయకులు వేడుకలుగిలకత్తుల రాము గౌడ్, కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, జలగం రామచంద్రన్ గౌడ్, నాతి వీరమల్లు గౌడ్, మోడేపు వీరన్న గౌడ్, తెలంగాణ ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గిరి గౌడ్, లోడే సాయి గౌడ్, గిలకత్తుల కొమురెల్లి గౌడ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగను సంతోషంగా జరుపుకోవాలి



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
వినాయక చవితి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నార్సింగిలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆయన పోలీస్ పరిధిలో ఏర్పాటు చేయనున్న గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. గణేశుడి విగ్రహాలను ప్రతిష్టించినప్పటి నుంచి నిమజ్జనం చేసే వరకు నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. పోలీసు సిబ్బంది సూచించిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించే బాధ్యత మన అందరిదని హరికృష్ణ రెడ్డి అన్నారు. నిర్వాహకులతో పాటు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు, అదేవిధంగా సుమారు 300 మంది నిర్వాహకులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.